20-10-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - భారత్ ఏదైతే షావుకారుగా ఉండేదో, అది ఇప్పుడు నిరుపేదగా అయ్యింది, తండ్రే ఈ నిరుపేద భారత్ ను మళ్ళీ షావుకారుగా తయారుచేస్తారు"

ప్రశ్న:- గోప-గోపికలైన మీలో అందరికన్నా అదృష్టవంతులు ఎవరు మరియు ఎలా?

జవాబు:- ఎవరైతే ఈశ్వరీయ జ్ఞాన నాట్యం చేస్తారో, వారే అందరికన్నా అదృష్టవంతులు, వారే మళ్ళీ సత్యయుగంలోకి వెళ్ళి రాకుమారులు-రాకుమారీలతో నాట్యం చేస్తారు. ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలు ఇప్పుడు తండ్రిపై పూర్తి-పూర్తిగా బలిహారమవుతారు, వారంటారు, బాబా, నేను మీ వాడను, నాదంటూ ఏమీ లేదు, మీరు మమ్మల్ని స్వర్గానికి యజమానులుగా తయారుచేస్తారు, మరి నేను ఎందుకు బలిహారమవ్వకూడదు.

ఓంశాంతి. ఓ భారతవాసీ పిల్లలూ, అని తండ్రి పిల్లలకు ఓర్పునిస్తున్నారు, ఏ పిల్లలకు? ఎవరైతే దేవతలకు పూజారులుగా ఉన్నారో, వారికి. మా ఇష్ట దేవులు గొప్ప దేవతలుగా ఉండేవారని వారు నమ్ముతారు. క్రిస్టియన్లు క్రైస్టును పూజిస్తారు. బౌద్ధులు బుద్ధుడిని పూజిస్తారు. జైనులు మహావీర్ ను పూజిస్తారు. ప్రతి ఒక్కరు తమ-తమ ధర్మము యొక్క పెద్దవారిని పూజిస్తారు లేక స్మృతి చేస్తారు. దేవీ-దేవతల మందిరాలు ఉన్నాయి. వాటిలో శివుని మందిరం కూడా వస్తుంది. వారు నిరాకారుడు. బ్రహ్మా, విష్ణు, శంకరులు ఆకారీ మరియు లక్ష్మీ-నారాయణులు, సీతా-రాములు, జగదంబ, జగత్పితలు సాకారంలో ఉన్నవారు. ఈ విషయాల గురించి ప్రపంచంవారికి తెలియదు. కావున దేవతల పూజారులు ఎవరైతే ఉన్నారో వారి కోసం బాబా అంటారు, ఓర్పు వహించండి, ఇప్పుడు స్వర్గ స్థాపన జరుగుతోంది. భారత్ స్వర్గంగా ఉండేది, లక్ష్మీ-నారాయణుల రాజ్యాన్ని స్వర్గము అని అంటారు. లక్ష్మీ-నారాయణుల రాజ్యం 5000 సంవత్సరాలు క్రితం ఉండేది. సీతా-రాముల గురించి 3750 సంవత్సరాలు అయ్యింది అని అంటారు. ఇది బ్రహ్మా ముఖ వంశావళి బ్రాహ్మణ కుల భూషణులైన మీకే తెలుసు. ప్రపంచంలో అందరూ అంధకారంలో ఉన్న కారణంగా బుద్ధిహీనులుగా ఉన్నారు. మీకు ఒకరేమో లౌకిక తండ్రి, ఇంకొకరు పారలౌకిక తండ్రి అని వారికి అర్థం చేయించాలి. వారు కొత్త ప్రపంచానికి రచయిత. బాబా కొత్త ఇల్లును తయారుచేస్తారు కదా. అనంతమైన తండ్రి కొత్త సృష్టిని తయారుచేస్తారు. ఇప్పుడు ఆ భారతవాసులు ధర్మ భ్రష్టులుగా అయిపోయారు. సర్వగుణ సంపన్నులు... అని దేవతల మహిమను పాడుతారు. ఈ మహిమ ఇంకే ధర్మం వారికి ఉండదు. ఏ ధర్మంవారు తమ ఇష్ట దేవులకు ఈ విధంగా మహిమను పాడరు. దేవతల భక్తులు కూడా లక్ష్మీ-నారాయణుల మందిరంలో లభిస్తారు. శ్రీకృష్ణుని భక్తులు కృష్ణ మందిరంలో లభిస్తారు. లక్ష్మీ-నారాయణులు సత్యయుగములో భారత్ కు యజమానులుగా ఉండేవారని మీకు తెలుసు. అనగా భారతవాసులు సత్యయుగానికి యజమానులుగా ఉండేవారు. భారత్ చాలా షావుకారుగా, సుసంపన్నంగా ఉండేది. అప్పుడు ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం ఉండేది. ఇది భారత్ యొక్క ప్రాచీన సహజ రాజయోగము మరియు సహజ జ్ఞానము. దేవీ-దేవతా ధర్మము పాతది. కానీ మనుష్యులు దేవీ-దేవతా ధర్మాన్ని ఎవరు స్థాపన చేసారో మర్చిపోయారు. మీరు సంగమయుగీ బ్రాహ్మణులు అని బాబా అర్థం చేయించారు. మేము ప్రజాపిత బ్రహ్మా వంశానికి చెందినవారమని ఆ కలియుగీ బ్రాహ్మణులు కూడా అంటారు. కానీ బ్రహ్మా ఎప్పుడు వచ్చారు అన్నది వారికి తెలియదు. మీరు ఇప్పుడు ప్రాక్టికల్ గా ఉన్నారు. లక్ష్మీ-నారాయణులు ఈ భారత్ లోనే రాజ్యం చేసి వెళ్ళారని మీకు తెలుసు. వారికన్నా ఉన్నతమైన మనుష్యులు ఎవ్వరూ లేరు. సత్యయుగం గడిచి ఎన్ని సంవత్సరాలు అయ్యిందో మనుష్యులకు తెలియనే తెలియదు. వారు సత్యయుగం ఆయువును ఎన్నో వందల కోట్ల సంవత్సరాలు అని అంటారు. శాస్త్రాలు తయారుచేసేవారు తమ మతమును రాసేసారు. ఇప్పుడు తండ్రి పిల్లలైన మీకు అర్థం చేయిస్తారు, వాస్తవానికి ఎవరైతే భారత్ యొక్క దేవీ-దేవతా ధర్మానికి చెందినవారో, వారి అనేక జన్మల అంతిమ జన్మలో ఇక్కడికి తప్పకుండా రావాల్సిందే. ఈ వర్ణాలు ఉన్నదే దేవీ-దేవతా ధర్మానికి చెందిన భారతవాసులవి. ఈ వర్ణాలు చివర్లో వచ్చే ఇతర ధర్మాలకు చెందినవి కావు. మీరు ఇప్పుడు బ్రహ్మా వంశీయులైన బ్రాహ్మణులుగా అయ్యారు. మీరు పూజారుల నుండి పూజ్యులుగా అవుతున్నారు. మాతలైన మిమ్మల్ని భారత మాత శక్తి అవతారము అని అంటారు. జగదంబది కూడా అవతరణ అని అంటారు. శివబాబా ఈ సంగమయుగములో అవతారం తీసుకున్నారు. మిమ్మల్ని తమ పిల్లలుగా చేసుకున్నారు.

పిల్లలైన మీకు తెలుసు, ఆత్మలందరికీ తండ్రి అయిన పరమపిత పరమాత్మ బ్రహ్మాండానికి యజమాని. వారిని సృష్టికి

యజమాని అని అనలేరు. వారు తండ్రి కావచ్చు కానీ యజమానిగా అవ్వరు. ఇది కూడా గుహ్యామైన విషయము. వారు రచయిత, కనుక వారు రచనకు యజమాని అవ్వాలి. కానీ బాబా అంటారు, నేను ఏ స్వర్గాన్ని అయితే స్థాపన చేస్తానో, దానికి యజమానిగా అవ్వను. యజమానులుగా పిల్లలైన మిమ్మల్ని తయారుచేస్తాను. భగవంతుడు సృష్టికి యజమాని అని ప్రపంచంలో అందరూ అంటారు, కానీ వారు రచించేందుకు మాత్రమే యజమాని. ఇకపోతే, స్వర్గానికి యజమానులుగా అయితే మిమ్మల్నే తయారుచేస్తారు. పిల్లలను శిరస్సు పైకి ఎక్కించుకోవడము తండ్రి పని. తండ్రి సేవాధారి కదా. పిల్లలకు అన్నీ ఇచ్చి వెళ్ళిపోతాను. తండ్రి కూడా అంటారు, మిమ్మల్ని యోగ్యులుగా చేసి కొత్త సృష్టిని రచించేలా చేసి దానికి యజమానులుగా తయారుచేసి నేను రిటైర్ అయిపోతాను. మీరు బ్రహ్మాండానికి కూడా యజమానులుగా పిలవబడతారు ఎందుకంటే మీరు బ్రహ్మాండం యొక్క యజమానికి పిల్లలు. మీరు కూడా బ్రహ్మ మహాతత్వములోకి వెళ్తే బ్రహ్మాండానికి యజమానులుగా పిలవబడతారు. అక్కడ ఆత్మలైన మీరు చైతన్యముగా ఉన్నా కానీ ఇంద్రియాలు ఉండవు. ఎప్పుడైతే పరంధామంలో ఉంటారో, అప్పుడు బ్రహ్మాండానికి యజమానులుగా ఉంటారు, తర్వాత మీరు సృష్టికి యజమానులుగా అవుతారు. మళ్ళీ మీరు రాజ్య భాగ్యాన్ని పోగొట్టుకోవాల్సి ఉంటుంది. ఈ జ్ఞానం దేవతలకు ఉండదు, శూద్రులకు ఉండదు. ఈ జ్ఞానం కేవలం బ్రాహ్మణులైన మీకు మాత్రమే ఉంది. బాబా ఎన్ని గుహ్యామైన విషయాలను అర్థం చేయిస్తారు. మీదే హీరో పాత్ర అని అంటారు. జగదంబ జ్ఞాన-జ్ఞానేశ్వరి. తర్వాత రాజ-రాజేశ్వరిగా అవుతారు, తతత్వమ్ (మీరు అలాగే అవుతారు). కేవలం ఇద్దరికి-నలుగురికి పాత్ర ఉంటుందని కాదు. సృష్టి యొక్క రాజ్యాన్ని తీసుకోవడము మరియు పోగొట్టుకోవడము, ఇది భారతవాసుల ఆట. భారతవాసులే సృష్టికి యజమానులుగా ఉండేవారు, ఈ రోజు నిరుపేదలుగా అయ్యారు. అపవిత్ర రాజుల యొక్క రాజ్యము కూడా లేదు, పంచాయతీ రాజ్యము ఉంది. ధర్మము శక్తి వంటిది అని అంటారు, సర్వశక్తివంతుడైన తండ్రి కూర్చొని దేవీ-దేవతా ధర్మం యొక్క స్థాపన చేస్తున్నారు. ఎంతటి శక్తినిస్తారు, దాని ద్వారా మనం సృష్టికి యజమానులుగా అవుతాము. భారత్ లో అనేక ధర్మాలున్నాయి. గుజరాత్ లో నివసించేవారు మేము గుజరాతీయులము అని అంటారు. సత్యయుగంలో ఒకే ధర్మం ఉండేది. తండ్రి అంటారు, మీకు మళ్ళీ గీతా జ్ఞానాన్ని వినిపిస్తాను. ఎప్పటివరకైతే జీవిస్తారో అప్పటివరకు జ్ఞానామృతాన్ని తాగుతారు. అనేక జన్మల భారం ఉంది, దానిని తొలగించుకోవాలి. వారు యుద్ధ మైదానాన్ని చూపించి కృష్ణుని పేరును రాసేసారు. భగవంతుడు అంటారు, నీ రథములోకి ప్రవేశించి మాయపై విజయాన్ని పొందేలా చేసేందుకు యుద్ధ మైదానంలో నిల్చోబెడతాను. దానితో పాటు పిల్లలను కూడా నిల్చోబెడతాను. మాయాజీతులుగా అయి స్వర్గానికి యజమానులుగా అవుతారని మీకు తెలుసు. వారు మళ్ళీ సిపాయిల కోసం చెప్తారు, ఎంతగా రాత్రికి పగలుకి ఉన్నంత తేడా ఉంది. మీరు మందిరాల్లోకి వెళ్ళి సేవ చేయాలి. వారికి చెప్పండి, ఈ లక్ష్మీ-నారాయణులే భారత్ యొక్క యజమానులుగా ఉండేవారు. ఇటువంటి స్లోగన్ ను తయారుచేయండి, భారతవాసులు స్వర్గానికి యజమానులుగా ఉండేవారు. ఇప్పుడు ఆస్తిని పోగొట్టుకున్నారు. శాస్త్రాలలో కృష్ణుడిని మరియు మహాభారత యుద్ధాన్ని చూపించారు. భక్తిలో భగవంతుడిని కలుసుకోవడము కోసం సాధన చేస్తారు. మీరు వచ్చి మాయా రావణుడి నుండి విముక్తులుగా చేయండి అని పిలుస్తారు. ఎన్ని హాహాకారాలు ఉన్నాయి. యుద్ధము జరిగినట్లయితే భోజనము, వస్త్రాలు, ఏమీ లభించవు. బొంబాయిని క్వీన్ ఆఫ్ ఇండియా అని అంటారు ఎందుకంటే వారికి స్వర్గ సుఖాల గురించి తెలియదు. మనకు తెలుసు, కావున మనం లోలోపల నాట్యం చేస్తూ ఉంటాము. జ్ఞానాన్ని సద్గతి అని అంటారు. ఏ జ్ఞానము? సృష్టి ఆది మధ్యాంతాల జ్ఞానము. నేను ఏ విధంగా అందరికీ అర్థం చేయించాలి అని మీరు ఇప్పుడు బుద్ధిని ఉపయోగించండి. ఏ దేవతలైతే పావనంగా ఉండేవారో, వారే ఇప్పుడు పతితంగా అయ్యారు, వారిని వెతకవలసి ఉంటుంది. వారు మందిరాలలో త్వరగా లభిస్తారు మరియు వారు కూడా సంతోషిస్తారు. జగదంబ మందిరము కింద ఉంది, వాస్తవానికి ఇరువురి మందిరాలు కలిసి ఉండాలి. బ్రహ్మ యొక్క పుత్రిక నంబరువన్ రాకుమారిగా అవుతారని మీకు తెలుసు. మీరు జగదంబ యొక్క 84 జన్మల జీవిత చరిత్రను తెలియజేయగలరు. మీకు శివబాబా యొక్క జీవిత చరిత్ర తెలుసు. అంతేకానీ, వారు రాయి-రప్పలలో ఉంటారని కాదు. ఇంతకుముందు మనం కూడా అలాగే భావించేవారము. ఇలా ఇప్పుడు చెబుతున్నాము. ఇంతకుముందు అయితే మనల్ని మనం చాలా ఉన్నతమైనవారిగా భావించేవారము. అన్నింటికన్నా ఉన్నతమైనది రత్నాల వ్యాపారము, దానికన్నా ఉన్నతమైనది ఈ అవినాశీ జ్ఞాన రత్నాల వ్యాపారము. మీరు నవ రత్నాల ఉంగరాన్ని కూడా ధరిస్తారు. అది కూడా దీనితో పోల్చడం జరుగుతుంది. ఇంతకుముందు ఏమీ తెలియదు.

ఈ రోజు ముఖ్యమైన విషయాన్ని అర్థం చేయించారు, బ్రహ్మాండానికి యజమాని, సృష్టి రచయిత పరమాత్మ. వారు రాజ్యము చేయరు. రాజ్యాన్ని పిల్లలైన మనకు ఇస్తారు. మనమే రాజ్యం తీసుకుంటాము మరియు పోగొట్టుకుంటాము. ఇది కూడా తెలియాలి కదా. పోగొట్టుకున్న రాజ్యంలో ఎన్ని జన్మలు తీసుకుంటాము? మళ్ళీ మన రాజ్యంలో ఎన్ని

జన్మలు తీసుకుంటాము? ఇంకేమి కావాలి. మనుష్యులైతే దేహాభిమానులుగా ఉన్న కారణంగా తలక్రిందులుగా వ్రేలాడి ఉన్నారు. ఇప్పుడు మీరు సరి అయ్యారు. మనుష్యులు మరణించినప్పుడు వారి ముఖాన్ని త్రిప్పుతారు. ఇప్పుడు మన ముఖము పరంధామం వైపు ఉంది. మనం ఈ శరీరాన్ని విడిచి డైరెక్ట్ గా వెళ్ళిపోతాము. అచ్ఛా, తండ్రి అంటారు, మన్మనాభవ. నన్ను స్మృతి చేయడం ద్వారా మీరు నా వద్దకు వచ్చేస్తారు. ఇక్కడ అనంతములో క్లాసు బాగుంది. లోపల గదిలో బాబాకు గర్భ జైలు వలె అనిపిస్తుంది. అనంతమైన తండ్రికి అనంతమైనది కావాలి. ఇంత పెద్ద అనంతమైన యజమాని మీ సేవ చేసేందుకు ఈ హద్దు (శరీరము) లోకి వచ్చి కూర్చుంటారు. వీరు పతిత శరీరములోకి, పతిత ప్రపంచంలోకి రావాల్సిందే. పిల్లలైన మిమ్మల్ని పతితుల నుండి పావనంగా చేసి, స్వర్గానికి యజమానులుగా చేసి మళ్ళీ నేను వెళ్ళిపోతానని అంటారు. ఇప్పుడు అతలాకుతలము అవుతుంది. చాలామంది ఎవరైతే అపరిపక్వంగా ఉన్నారో, వాటిని చూడడంతోనే ప్రాణాలు పోతాయి. ఎవరినైనా మరణించడం చూసినా, చాలామందికి పెద్ద షాక్ కలుగుతుంది మరియు వారు మరణిస్తారు. మీరైతే చాలా దృఢంగా ఉండాలి. వేటగానికి షికారు, వేటకు మృత్యువు అని అంటూ ఉంటారు కూడా. స్వర్గానికి యోగ్యులుగా అయితే ఇప్పుడు మనం అవుతున్నాము. తండ్రి అంటారు, ఈ యుద్ధం ద్వారానే ద్వారాలు తెరుచుకుంటాయి. ఇప్పుడిక తిరిగి వెళ్ళాలి, ఆట పూర్తయింది. బాబా ఆత్మిక గైడ్, ఆత్మిక ధామంలోకి తీసుకువెళ్తారు, అందుకే ఇప్పుడు తండ్రిని స్మృతి చేసినట్లయితే అంతిమ మతిని బట్టి గతి ఏర్పడుతుంది. కొందరికైతే ఇక్కడ చాలా చిన్న జన్మ ఉంటుంది. గర్భంలో చాలా శిక్షలు అనుభవిస్తారు. బయటకు వచ్చిన తర్వాత బిడ్డ మరణిస్తే, మళ్ళీ వేరే లెక్కాచారాలను అనుభవించేందుకు వెళ్తాడు. తండ్రి అంటారు, మధురాతి-మధురమైన పిల్లలూ, ఈ జ్ఞాన రత్నాలను బుద్ధిలో ధారణ చేయండి. మందిరాలలోకి వెళ్ళి సేవ చేయండి, దీనినే శ్రమ అని అంటారు. భయపడకండి. ఎవరైతే మన ధర్మానికి చెందినవారుంటారో, వారికి బాణం తగులుతుంది. సన్యాసుల వద్దకు వెళ్ళి చూడాలి (తేలు కాటు యొక్క ఉదాహరణ ఉంది). రాయిలా ఉంది అని గమనిస్తే కాటు వేయదు. ప్రయత్నం చేయాలి. ప్రయత్నం చేస్తూ-చేస్తూ తప్పకుండా విజయులుగా అవుతారు. ఇప్పుడింకా ఆ జ్ఞానము మరియు యోగం యొక్క శక్తి రాలేదు, అందుకే ఇప్పుడింకా సన్యాసులు, రాజులు మొదలైనవారికి ఎక్కడ అర్థం చేయించారు. జనకుడు, పరీక్షిత్తు, సన్యాసులు మొదలైనవారందరూ చివర్లోనే వస్తారు. వారికి జ్ఞానాన్ని ఇస్తే అప్పుడు వారి ప్రభావము తొలగుతుంది. ఆ సమయంలో మీరు టూ లేట్ అని అంటారు. బాబా జోలిని నింపడానికి వచ్చారు, కానీ మీరు అసలు రానే లేదు. సేవ ఎలా చేయాలి అని ఎల్లప్పుడూ ఆలోచించండి. ఆహ్వాన పత్రిక ముద్రించండి. ఐడియాలు తీయండి. సేవ కూడా డ్రామానుసారంగానే జరుగుతుంది. మనం సాక్షిగా అయి చూస్తాము. భగవానువాచ పిల్లల కోసము, గోప గోపికల కోసము. భగవంతుడు గోపీ వల్లభుడు. వారు తండ్రి. గోప గోపికలందరూ ఇక్కడే ఉన్నారు. వారు సత్యయుగంలో ఏమైనా ఉంటారా. ఇది ఈశ్వరీయ జ్ఞానం యొక్క నాట్యము. మళ్ళీ అక్కడకు వెళ్ళి రాకుమారులు, రాకుమారీలతో నాట్యం చేస్తారు. పిల్లలైన మీరు చాలా అదృష్టవంతులు, కేవలం బలిహారమవ్వండి. బాబా, నేను నీ వాడను, మరి ఎందుకు బలిహారమవ్వను, మీరు మమ్మల్ని స్వర్గానికి యజమానులుగా చేస్తారు. ఇది చాలా గొప్ప సంపాదన. మిగిలినవారంతా నిర్జీవులుగా అవ్వనున్నారు. స్మశానవాటిక మళ్ళీ పరిస్తాన్ గా అవుతుంది. ఢిల్లీ పరిస్తాన్ గా ఉండేది, ఫరిశ్తాల స్థానంగా ఉండేది. దేవీ-దేవతలను పరిస్తాన్ యొక్క ఫరిశ్తాలు అని అంటారు. ఇప్పుడిది స్మశానవాటిక. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సదా ఈ నషాలో ఉండాలి, మేము బ్రహ్మాండానికి మరియు విశ్వానికి యజమానులుగా అవుతున్నాము. బ్రాహ్మణులైన మనమే మళ్ళీ దేవతలుగా అవుతాము.

2. తమ అవస్థను దృఢంగా తయారుచేసుకోవాలి. మృత్యువుకు కూడా భయపడకూడదు. తండ్రి స్మృతిలో ఉండాలి. ధారణ చేసి ఇతరుల సేవ చేయాలి.

వరదానము:- సాకులు చెప్పే ఆటను సమాప్తం చేసే మాస్టర్ దాతాతనం యొక్క స్వమానధారీ భవ

ఏ పిల్లలకైతే సాకులు చెప్పే ఆట వస్తుందో, వారంటారు - ఇలా జరిగి ఉండకపోతే అలా జరగదు. వీరు ఇలా చేసారు, పరిస్థితులు లేక విషయమే అలా ఉంది... ఇప్పుడు ఈ సాకులు చెప్పే భాషను సమాప్తం చేసి దృఢ ప్రతిజ్ఞ చేయండి, ఇలా జరిగినా లేక అలా జరిగినా కానీ నేను అయితే తండ్రి సమానంగా

అవ్వాలి. ఇతరులు సహయోగం ఇస్తే నేను సంపన్నం అవుతాను అని కాదు. ఇలా తీసుకునేందుకు బదులుగా మాస్టర్ దాతగా అయి సహయోగం, స్నేహం, సానుభూతి ఇవ్వడమే తీసుకోవడము. ఈ భావన ద్వారా మాస్టర్ దాతాతనం యొక్క స్వమానధారిగా అయిపోతారు.

స్లోగన్:- ఎప్పుడైతే నేను మరియు నాది అనే భావాల నుండి వైరాగ్యం వస్తుందో, అప్పుడే అనంతమైన వైరాగి అని అంటారు.